విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 19, ఏప్రిల్ 2023

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-తాడిపత్రి: గన్నేవారి పల్లి కాలనీలోని కడప రోడ్డు నందు ఉన్న వైసిపి సీనియర్ నాయకుడు కురవ రామ్ శేఖర్ కార్యాలయం ముందు మంగళవారం కురవ రామ్ శేఖర్ ఆర్థిక సహాయంతో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి కురువ వెంకట రమణమ్మ హాజరై మజ్జిగ చలివేంద్రమును రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం కడప రోడ్డు నందు గ్రామాల నుండి ఎంతోమంది పాదాచార్యులు, వాహనదారులు ప్రయాణికులు వెళుతూ ఉంటారు. అలాంటిది అత్యంత రద్దీ గల కడప రోడ్డు నందు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. కౌన్సిలర్ రంగనాథ రెడ్డి,ఉమ్మడి గురుప్రసాద్ రెడ్డి,నరసింహా రెడ్డి,చవ్వా రాజశేఖర్ రెడ్డి, పద్మనాభ రెడ్డి,శేఖర్ రెడ్డి, పేరం ప్రతాప్ రెడ్డి,తిమ్మెపల్లి నాగార్జున రెడ్డి, గడ్డం పరమేష్,ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ శివ రామయ్య,ట్రాక్టర్ శివ,రాజా రెడ్డి,వర ప్రసాద్,డిష్ రాజశేఖర్ రెడ్డి, సదానంద వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని దివ్యాంగుల నూతన కార్యాలయ నిర్మాణం కోసం మండల ఎంపీపీ కరణం పుష్పావతి భీమ రెడ్డి రూ.10,000 లు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని మంగళవారం ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులు ఎంబి చెన్నరాయుడు, దివ్యాంగులు సమావేశంలో వారికి దివ్యాంగుల నాయకులకు పదివేల రూపాయల నగదు చెక్కునుఅందజేశారు.

డీఎస్సీలో ఇద్దరు ఎంపిక

విశాలాంధ్ర-బుక్కరాయసముద్రం : డీఎస్సీ 1998 లో టీచర్ నియామకల్లో జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ నియామకాలకు ఎంపిక అయ్యారు. ఉపకులపతి ఆఫీసులో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ టి. విజయ్ కుమార్, లైబ్రరీలో పనిచేస్తున్న లక్ష్మీకాంత్ రెడ్డి ఇద్దరు డీఎస్సీకి ఎంపికయ్యారు. ఎంపికైన ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఉపకులపతి ఆచార్య జింక రంగ జనార్ధన్, రెక్టర్ ఆచార్య విజయ్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ , ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అభినందించారు.

గ్రామ అభివృద్ధికి విద్యార్థుల కృషి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మహాత్మ ప్రైవేట్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఉరవకొండ మండలం బూదగవి అభివృద్ధికి కృషి చేస్తున్నారు. గ్రామాన్ని దత్తుపత్తి తీసుకొని వివిధ అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. స్వచ్ఛభారత్, కోవిడ్ జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం, చెట్లు నాటే కార్యక్రమాలతో పాటు స్వచ్ఛభారత్ తదితర అనేక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మంగళవారం గ్రామంలో జరిగిన ర్యాలీ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బసవరాజు, ఏవో కేకే ప్రసాద్, కరస్పాండెంట్ షాజహాన్,ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఇషాక్ అహ్మద్, సత్యనారాయణ, కళాశాల సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేత

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని బొల్లనగుడ్డం గ్రామంలో చాకలి బొజ్జప్ప అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం మృతుని భార్య చాకలి పార్వతికి వైయస్సార్ బీమా కింద తక్షణ సాయం పదివేల రూపాయలు గ్రామ సర్పంచ్ గాది లింగ, సచివాలయ సిబ్బంది అందజేశారు. మిగిలిన బీమా సొమ్ము వ్యక్తిగత ఖాతాలోకి జమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లోకేష్, హెల్పర్ అసిస్టెంట్ సర్మస్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : యాజమాన్య పద్ధతులతో దానిమ్మలో అధిక దిగుబడులు సాధించవచ్చునని శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ రవీంద్రనాథ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జాతీయ సేవా పథకంలో భాగంగా ఎం. బి. పల్లె లో రైతులకు స్వచ్ఛ భారత్, వన మహోత్సవం, భూసార పరీక్షలు, సున్నం వేయడం వంటి అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం కళాశాల పాథాలజీ అధ్యాపకుడు డా. రామస్వామి , దానిమ్మ లోని తెగులు , వ్యాధుల యొక్క నివారణ , పంట లోని వివిధ రకాల వాటి యాజమాన్య పద్ధతులను తెలిపారు. గ్రామస్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను , కళాశాల సిబ్బందిని , గ్రామ యువనేత బాలకృష్ణ , జాతీయ సేవా పథకం అధికారి హరీష, రామస్వామి, రామకృష్ణ, కొండారెడ్డి, సతీష్ నాయక్, కవిత, స్వరూప , విధ్యార్థులు పాల్గొన్నారు.

అరటి పంట నష్టపోయిన రైతును ఆదుకోవాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: మండల పరిధిలోని వై. రాంపురం గ్రామానికి చెందిన శివకుమార్ అనే రైతుకి చెందిన అరటి తోట సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో చేతికొచ్చిన రూ. 6లక్షల పంట నష్టం వాటిల్లిందని, రైతును ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కేశవరెడ్డి, నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ప్రమాదంలో దగ్ధమైన అరటి తోటను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనుకున్న రెండు ఎకరాలలో పెద్ద సంఖ్యలో పెట్టుబడులు పెట్టి అరటి పంట సాగు చేశాడని, చేతికి వచ్చిన సమయంలో ప్రమాదం జరిగి పంట మొత్తం దగ్ధమైందని వారు పేర్కొన్నారు. ప్రమాద స్థలాన్ని అధికారులు పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతుకు పరిహారం అందించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు సుల్తాన్, రైతు సంఘం నాయకులు గోపాల్, నాగరాజు, రైతు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమలదిన్నె కుల్లాయప్పకు నంది అవార్డు

విశాలాంధ్ర-పుట్లూరు: వల్లూరి వారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని హరిహర కళాభవనం నందు అతిరథుల మహారథుల సమక్షంలో నందమూరి తారక రామారావు భార్య అధికార భాషా సాంస్కృతిక శాఖ చైర్మన్ లక్ష్మీపార్వతి, అలాగే సికింద్రాబాద్ కలెక్టర్ మోహన్ చేతుల మీదుగా సోమవారం ఉగాది జాతీయ బంగారు నంది అవార్డు అందుకున్న కోదండరామ స్వామి, చెక్కభజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అమ్మలదిన్నె కుల్లాయప్ప, ఈ సందర్భంగా అమలదిన్నె కుల్లాయప్ప మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహిస్తూ కలకు ప్రధాన ఇస్తూ ఎంతోమంది గురువులు ఆదరించడంతో ఈరోజు నేను వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందుకున్నటువంటి అవార్డుకు ఫౌండేషన్ వారికి మరియు కళాకారులను ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

నల్ల కుబేరులను ప్రోత్సహిస్తున్న ప్రధాని మోదీ

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: రాయదుర్గం సీపీఐ తాలూకా ప్రధాన కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు వేస్తామన్నారు. నల్లధనాన్ని తీసుకురాకపోగా ప్రపంచ బ్యాంకులకు ఎగనామం పెట్టిన నల్ల కుబేరుల ను ప్రోత్సహిస్తూ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఇచ్చిన మాట గాలికి వదిలేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న రైతు ఆత్మహత్యలు అట్టడుగు వర్గాల పై దాడులు నివారించడంలో పూర్తిగా విఫలం చెందింది. అంతేకాకుండా రాష్ట్రంలోని ప్రధానమైన జాతీయ హెూదా కలిగినటువంటి పోలవరం ప్రాజెక్టుకు, నిధులు ఇవ్వడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుంది పూర్తి నిర్మాణ పనులకు కేంద్రం బాధ్యత తీసుకొని త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని సిపిఐ పార్టీగా కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాం. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేస్తామని చెప్పి ఇంతవరకు రద్దు చేయకపోవడం నిరుద్యోగ సమస్య పరిష్కరించకపోవడం బాధాకరం. రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి, ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలి, దేశ సంపద ప్రధాన సంస్థలను ఆదానికి అప్పజెప్పడం వల్ల ఎవరికి లాభం? కేంద్ర అధికార బిజెపి ప్రభుత్వంలో కుబేరులకు వరాలు, పేదలకు కష్టాలు పెరిగిన అన్ని రకాల ధరలను నియంత్రించాలి, అప్పుడే ప్రజలకు అచ్చా దిన్, ప్రభుత్వ విధానాలు మారాలి ప్రజా సంక్షేమం కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం ముందుకు రావాలి, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర పథకాలకు అందించాల్సిన సహాయం లో కోతలు విధిస్తోంది. వాస్తవానికి 14వ ఆర్థిక సంఘం నుంచి వాటానిధులను 32 శాతం నుంచి 42 శాతానికి పెంచారు. దీనివల్ల రాష్ట్రాల్లో అమలు చేసే అనేక పథకాలను కూడా కేంద్రం ఎత్తివేసింది. దీనివల్ల రాష్ట్రాల్లో అమలు చేసే అనేక పథకాలను కూడా కేంద్రం ఎత్తివేసింది. కానీ ఆ వాట నిధుల్లో కూడా కోతలు విధించడంతో రాష్ట్రాలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నాయి అటు పథకాలకు నిధులు రాక ఇటు వాటా నిధులు సక్రమంగా అందకపోవడంతో రాష్ట్రాల ఖజానా పై పెను భారం పడుతోంది అని వారు తెలియజేశారు. అదేవిధంగా పోరుబాట పర్యటనలో సందర్భంగా వివిధ వార్డు కాలనీవాసులు నీటి సమస్య, డ్రైనేజీ సమస్య, అనేక రకాల ఇబ్బందులతో సతమతమవుతూ పలు సమస్యలను సిపిఐ కి పట్టణ ప్రజలు విన్నవించడం జరిగింది. పట్టణ ప్రజల సమస్యల తెలుసుకున్నా అనంతరం రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిపిఐ పార్టీగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాలూకా సహాయ కార్యదర్శి గురుస్వామి, సిపిఐ నాయకులు నరసింహులు, తిప్పేస్వామి, నాగరాజు, అంజి, అభిషేక్, సింహాద్రి, పాల్గొన్నారు.

రాప్తాడు: కేంద్రం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు తక్షణమే స్వస్తి పలకాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 30వ తారీఖు వరకు జరిగే ప్రచార బేరి కార్యక్రమంలో భాగంగా మండలంలోని భోగినేపల్లి, వరిమడుగు, బండమీదపల్లి, మరూరు గ్రామాల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని, ప్రధాని మోడీని గద్దె దింపడమే వామపక్షాల లక్ష్యమన్నారు. నరేంద్ర మోడీని గద్దె దింపండి...దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార జాత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సంస్థల ప్రవేటీకరణను తక్షణమే విరమించుకోవాలన్నారు. డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు తగ్గించి నిత్యావసర సరుకులు సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున, నియోజకవర్గ కార్యదర్శి పి.రామకృష్ణ, సహాయ కార్యదర్శి జి.శ్రీకాంత్, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చలపతి, వెంకటనారాయణ, సిపిఐ నాయకులు రెడ్డప్ప, సిపిఎం నాయకులు పోతలయ్య, రైతు సంఘం నాయకులు బుల్లె నగేష్, సిపిఐ నాయకులు దుర్గాప్రసాద్, బాష, రామాంజనేయులు, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిలో ఎలక్ట్రికల్ అగ్రగామి

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం: ఉపాధి రంగంలో ఎలక్ట్రికల్ అగ్రగామిని అని కలికిరి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. వి. మహేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ లో జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం "టేరా - 2 కె 23 అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంప్యూటర్ సైన్స్ పై విద్యార్థుల కోర్ బ్రాంచ్ ఎలక్ట్రికల్ వైపే మొగ్గు చూపాలని సూచించారు . ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండంట్ డా . ఏన్ విజయ భాస్కర్ చౌదరి , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల , వైస్ ప్రిన్సిపాల్ కమల్ బాషా, విభాగాధిపతి పవన్ కుమార్, కన్వీనర్ డాక్టర్ బాలాజీ దామోదరన్, అధ్యాపక బృందం, పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆరాధనోత్సవం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: స్థానిక హెచ్ఎల్సీ కాలనీలో వలి ఆశ్రమం నందు స్వామి సమర్థ అక్కల్కోట్ మహారాజు 145వ ఆరాధన మహోత్సవాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామి వారి చిత్ర పటము తో నగర సంకీర్తన నిర్వహించారు. మందిరంలో గణపతి పూజ రుద్ర అభిషేకాలు పండితులు నిర్వహించారు. సత్య దత్త వ్రతము నిర్వహించారు. అక్కల్కోట్ మహారాజు యొక్క జీవిత చరిత్ర విశేషాలను లక్ష్మయ్య ప్రవచనాలు చేశారు. అ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీధర్ కార్యదర్శి ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ కార్యవర్గ సభ్యులు ,జయచంద్ర లక్ష్మయ్య, నాగేశ్వరరావు,జై చంద్ర, కొండారెడ్డి,ఓబులేసు రెడ్డి ,ఉమా, జయ, లత,శివమ్మ నాగరత్నమ్మ నారాయణమ్మ భాగ్యమ్మ పాల్గొన్నారు.

వ్యాపారం చేస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని నారాయణ కళాశాల ముందర ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చిరంజీవి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. 2023 -2024 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందునే విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థులకు మాయమాటలు చెప్పి టెక్నో ఈ టెక్నో ఐకాన్ జెడ్ ఎఫ్ టిబి, కోస్పార్క్ వంటి కోర్సుల పేర్లు చెప్పి అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్న నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలన్నారు. ఒకవైపు ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తానని చెప్పూ, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఇప్పటినుంటే విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్ చేస్తూ తరగతులను నిర్వహిస్తున్న నారాయణ కళాశాలలను సీజ్ చేయాలన్నారు.ఇప్పటికే నారాయణ విద్యాసంస్థలో చదివే విద్యార్థులు ఫీజులు వేధింపులు భరించలేక అనేకమంది ఆత్మహత్యలు చేసుకున్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న నారాయణ కళాశాలలో ఎటువంటి మౌలిక వసతులు లేకున్నా, ఒకచోట అనుమతి తీసుకుని ఇంకొక చోట కళాశాల నిర్వహిస్తూ, ఇరుకిరుకు తరగతి గదులు, అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యను బోధిస్తూ, కనీసం త్రాగడానికి నీటి సదుపాయం, ఆరోగ్యకరమైన ఆహారం విద్యార్థులకు ఇవ్వలేకపోయినా ఫీజుల పేరుతో విద్యార్థుల విద్యార్థుల తల్లిదండ్రుల ప్రాణాలు బలికొంటున్న నారాయణ విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ప్రాణాలకు గురవుతున్న పట్టించుకోని జిల్లా విద్యాశాఖ అధికారులు, ఫుడ్ కమిషన్ కూడా నారాయణ విద్యాసంస్థల్లో ఎటువంటి ఫుడ్ పెడుతున్నారో పరిశీలించాలి, ఎంసెట్ పేరుతో వేల రూపాయల వసూలు చేస్తున్న తక్షణమే నారాయణ కళాశాలలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు, కలెక్టర్ ఇప్పటికైనా చొరవ తీసుకొని గుర్తింపు లేని నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేసి, అక్రమ అడ్మిషన్ చేస్తూ లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వేణుగోపాల్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్ కుమార్, పట్టణ నాయకులు అఖిల్ ,చిన్ని ,రాము, రోహిత్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం: పట్టణంలోని అక్రమ అడ్మిషన్ల పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు రాయదుర్గం పట్టణం డిప్యూటీ తాహసిల్దార్ మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాయదుర్గం తాలూకా అధ్యక్షుడు అంజి మాట్లాడుతూ విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు పై చర్యలు తీసుకోవాలని, రాయదుర్గంలో కళ్ళు మూసుకున్న విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరవాలని, విద్యార్థి సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలో నారాయణ, శ్రీ వాణి, ఏ.వి.ఆర్, సెయింట్ థామస్, సెయింట్ పాల్, ప్రైవేటు స్కూళ్లలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి ధనమే ధ్యేయంగా విద్య హక్కు చట్టాలను తుంగలోకీ తొక్కుతూ ప్రభుత్వ నియమ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోకుండా తమ ప్రైవేట్ పాఠశాలల్లోనే మంచి విద్యాబోధన లభిస్తుందని, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారు. అనంతరం ముందస్తు అడ్మిషన్ల పై ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఫ్ నాయకులు అభిషేక్, అవినాష్, సింహాద్రి, మల్లికార్జున, విద్యార్థులు పాల్గొన్నారు.

యానిమేటర్ల లైంగిక వేధింపులు

విశాలాంధ్ర-విడపనకల్లు: సూర్యోదయం మండల సమైక్య పరిధిలోని 29 మంది యానిమేటర్లు పనిచేస్తున్నారు. వీరిలో నలుగురు పురుష యానిమేటర్లు ఉన్నారు. నిబంధనల మేరకు పురుషులు యానిమేటర్లుగా కొనసాగించరాదు. గత ఎనిమిది నెలలుగా వీరికి జీతాలు చెల్లించలేదు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏపీఎం ఆంజనేయులు జీతాల కోసం తరచూ వీరిని వేధిస్తున్నారు. మరికొందరు మహిళలను లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారు. దీంతో బాధితులు సోమవారం జరిగిన జిల్లా స్పందనలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఏపీఎం బ్రహ్మసముద్రం మండలంలో పనిచేశారు. అక్కడ ఇదే తరహాలో వేధింపు చర్యలకు పాల్పడటంతో బదిలీపై ఇక్కడకు వచ్చారు. పాత స్థానంలో మాదిరే కొత్త స్థానంలో ఇతను వేధింపులు మొదలుపెట్టారు. దీంతో బాధితులు జిల్లా స్థాయి అధికారులను ఆశ్రయించారు. జిల్లా కలెక్టర్ గౌతమి మహిళా అధికారి కావటంతో లైంగిక వేధింపు చర్యలకు పాల్పడిన దోషిని కఠినంగా శిక్షిస్తోందనే ఆశాభావం మహిళల్లో వ్యక్త మవుతోంది. నూతన డిఐజి, ఎస్పీలు బాధ్యతలు స్వీకరించారు. స్పందన మొదటిసారి దరిమెలా చట్టపరమైన చర్యలు తప్పవని బాధితులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గతంలో వెలుగు కార్యాలయంలో పనిచేసే సిబ్బంది మొత్తం ఆడవారే ఉండేవారు. ఇప్పుడు మగ సిబ్బంది నియమించడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. పురుష అని మేటర్లను తొలగించాలి, వారి స్థానంలో ఆడవారిని నియమించాలి, అలాగే తక్షణం ఏ.పి ఎం ను బాధ్యతలనుంచి తప్పించి సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఉరవకొండ నియోజకవర్గం ఏఐటియుసి నాయకులు ఎంబి చెన్నారాయుడు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. అశ్లీల చిత్రాలు వీడియోలు పంపిన దృష్ట్యా ఇన్ఫర్మేషన్ యాక్ట్ 2000 ప్రకారం సెక్షన్ 66 ఏబిసిడిల కింద కేసు నమోదు చేసుకుని కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. అలాగే దిశా పోలీసులు డిఎస్పి మహిళా స్థాయి అధికారుచే విచారణ జరిపి తక్షణం చర్యలు తీసుకోవాలని పలు సంఘాలు కోరుతున్నాయి. సదరు ఉద్యోగి అధికార పార్టీకి చెందిన ఓ నాయకునికి స్నేహితుడని గొప్పలు చెబుతున్నారు. మండలంలో గడపగడపకు జగనన్న కార్యక్రమంలో అత్యుత్సాహాన్ని ప్రదర్శించిన ఘటనలు ఉన్నాయని ఏ.ఐ టి.యూ.సి నాయకులు చెన్నారాయుడు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా భాద్యున్ని తక్షణమే సస్పెండ్ చేసి విచారణ చేపట్టాలని కోరుతున్నారు.

వృద్ధులకు వస్త్రాలు పంపిణీ

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని అక్కన్నపల్లి గ్రామంలో ఉన్న ఝాన్సీ వృద్ధా శ్రమంలోని వృద్ధులకు మంగళవారము లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వస్త్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ మొయినుద్దీన్ సహకారముతో రంజాన్ పండుగ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేశారు.అలాగే మహిళా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఒక వాటర్ ప్యూరిఫైయర్ ట్యాంకు ఇచ్చారన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు రాజేశ్వరి, మైనుద్దీన్, నాగేశ్వర రెడ్డి, రాజా నాయుడు,సంజీవరెడ్డి, అనూరాధ, నాగ వాణి, జేటుసింగ్ ఆశ్రమ నిర్వాహకులు జ్యోతీ లత వృద్ధులు పాల్గొన్నారు.

స్వర్ణకార కార్మికులకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని అల్లా రఖా వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు కలైగర్ మహమ్మద్ అయూబ్ మంగళవారం స్వర్ణకార కార్మికులకు ఆర్థిక సహాయం, రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో బంగారు ఆభరణాలు చేతివృత్తిగా జీవనం కొనసాగిస్తున్న స్వర్ణకారుల కార్మికులు చేతి పని తక్కువై ఉపాధి లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తనకు తెలిసింది. అలాగే తన చిన్నతనం నుండి స్వర్ణకార కార్మికునిగా పని చేసుకుంటూ జీవనం గడుపుతున్న చింతలప్ప కాలనీకి చెందిన ఎర్రగుడి ఇస్మాయిల్ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని తనకు తెలియడంతో నా వంతు సహాయంగా ఎర్రగుడి ఇస్మాయిల్, బి. భాష లకు ఒక్కొక్కరికి 5వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించాను. అలాగే రంజాన్ సందర్భంగా ప్రతి ఇంట్లో సుఖ సంతోషాలతో రంజాన్ వేడుకలు జరుపుకోవాలని ఉద్దేశంతో నిత్యవసర సరుకులు, దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అల్లా రాఖా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సయ్యద్ అయుబ్ భాష, నజీర్ భాష, ఎం.ఎస్. భాష , ఎం. మహబూబ్ బాషా పాల్గొన్నారు.

బూత్ కన్వీనర్ల సమావేశంలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-యాడికి: కడపలో జరిగిన జోన్ 5. మండల కన్వీనర్లు క్లస్టర్ ఇంచార్జిల సమావేశానికి మండల తెలుగుదేశం నాయకులు హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి తాడిపత్రి నియోజకవర్గ ఇంచార్జ్ జెసి ఆ స్మిత్ రెడ్డి ,తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తాడిపత్రిలోని నాలుగు మండలాల బూత్ కన్వీనర్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు హాజరయ్యారు. యాడికి మండలం నుండి కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, రవికుమార్ రెడ్డి, హరి, రామచంద్రారెడ్డి, దడియాల ఆది, మౌలాలి, తాంద్ర విక్రమ్, నీలకంఠారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రాజారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి, నెట్టికంటి, విజయ్,గంగాధర్, పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థులదే భవిష్యత్తు

విశాలాంధ్ర-ఉరవకొండ: పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రతి విద్యార్థి కూడా కష్టపడి, ఇష్టపడి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ట్రాన్స్కో ఈ ఈ ఏవి గిరిధర్ అన్నారు. ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవ సంబరాలు మంగళవారం కళాశాలలో ప్రిన్సిపల్ అస్రాఫ్ అలీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గిరిధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు అనువైన అన్ని సౌకర్యాలు కూడా ఉన్నాయని వీటన్నింటినీ కూడా విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రాన్స్కో డిఈఈ జీలాన్ భాషా, ప్రిన్సిపాల్ అశ్రఫ్అలీ, త్రిబుల్ ఈ శాఖాధిపతి సురేష్ బాబు మాట్లాడుతూ ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పడినప్పుడు నుంచి అనేక విజయాలను సాధించింది అన్నారు. కళాశాల వివిధ శాఖ అధ్యాపకులు సులోచన, ఆలీ అసన్ హుస్సేన్, కమిషనర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నాగరాణి, జెడి పద్మారావుకు కళాశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ప్రజల సమస్యల పరిష్కారం కోసమే జనసేన పార్టీ పనిచేస్తుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం తన స్వగృహంలో విలేకరులతో వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై పేర్ని నాని తోపాటు వైసీపీ మంత్రులు విమర్శలు చేస్తే సహించేది లేదని.. ఖబర్దార్.. అని హెచ్చరించారు. ఓ జగన్ రెడ్డి.. మీ బాబాయిని చంపిన హంతకులు మీ ఇంట్లోనే ఉన్నారు!! చంపలేదని నీవు అసెంబ్లీలో ఎలా ప్రకటించావని? తీవ్రంగా మండిపడ్డారు. తక్షణమే ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని తెలిపారు. ప్రత్యేక హోదాపై మీ ఉద్యమాలు ఏమయ్యా అని? వారు ప్రశ్నించారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రజలకు కచ్చితంగా సమాధానం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

మోదీని గద్దెదించుదాం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: దేశంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ సిపిఐ పార్టీ నిర్వహించ తలపెట్టిన ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని గుంజేపల్లి గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు ధర్మవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మధు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మధు, స్థానిక సిపిఐ నాయకులు చల్ల శ్రీనివాసులు, గుంజేపల్లి కిష్టయ్య తదితరులు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ తన నిరంకుశ పాలనలో సామాన్య నడ్డి విరుస్తూ ధనవంతులకు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో బిజెపి పాలనలో దేశం అన్ని విధానాల వెనుకబడిపోయిందని, కనుక ఇప్పటికైనా ప్రజలు మోదీని గద్దెదించి దేశాన్ని కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ నాయకులు ప్రచార భేరి కార్యక్రమంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి బాబు, తిప్పయ్య, రామకృష్ణ ఆదెప్ప, గంగులప్పా, దామోదర,చాంద్ భాషా శంకర, రమణ తదితర సిపిఐ నాయకులుకార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

నల్లచెరువు రూరల్: స్థానిక దామోదర మిల్లులో మంగళవారం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కదిరప్ప అధ్యక్షతన ప్రచారభేరీ గోడ పత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు తప్పుడు హామీలతో అధికారం ఎక్కిప్రజలను మోసం చేస్తుందని, ఇటువంటి ప్రభుత్వాలకు చరమ గీతం పాడటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలన గురించి ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ఈనెల 20న మండల కేంద్రములో నిర్వహించే ప్రచారభేరి లో అందరూ పాల్గొని కార్యక్రమును విజయవంతం చెయ్యాలనారు. సహాయకార్యదర్శి రాజేష్, సిపిఎం రామకృష్ణ, రైతుసంఘం నాయకులు శ్రీరాములు, రవి, వామపక్ష నాయకులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతం నందు కొన్ని వందల కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. గత పది రోజులుగా త్రాగడానికి నీళ్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు మొరపెట్టుకున్న పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి నీటి సమస్యను పరిష్కరించాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు. వెంటనే సమస్య పరిష్కరించకపోతే ఎంపీడీవో కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

విఆర్ఓ ఆత్మహత్య

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధి మోపురపల్లి గ్రామానికి చెందిన విఆర్ఓ రమేష్ (35) సోమవారం రాత్రి తన ఇంటిలో వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని బంధువులు తెలియజేశారు. వివరాలు మేరకు రమేష్ మండలంలో కంబాలపల్లి విధులు నిర్వహిస్తున్నరని, చెడు వ్యసనాలకు బానిస నై అప్పుల ఊబిలో చిక్కుకున్నాడు. వీటితోపాటు కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకుంటాడని గ్రామస్తులు తెలియజేశారు. మృతునికి భార్య సవిత, ఒక కుమారుడు, ఒక కూతురు, తల్లి సాఖమ్మ ఆధారపడి జీవిస్తున్నారు. ఎస్సై నాగ స్వామి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నా.

నిబంధనల ప్రకారమే రిజిస్ట్రేషన్లు జరగాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారమే రిజిస్ట్రేషన్లు జరగాలని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డి ఐ జి మాధవి తెలిపారు. మంగళవారం స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సామాజిక తనిఖీలు భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో ఇటీవల రిజిస్టర్ అయిన స్థలాలను , ఇళ్లను పరిశీలించి రిజిస్ట్రేషన్లు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం జరిగాయా లేదా అని తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రయ విక్రయదారులు ప్రభుత్వ నియమ నిబంధనలు లోబడే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, తెలిపి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ శ్రీనివాస్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-తనకల్లు: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ

ఆవరణలో ఎంపీడీవో పూల నరసింహులు పనుల నిమిత్తం కార్యాలకు వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పానీయాలతో పాటు నీరు అధికంగా తీసుకోవడం వలన ఎండదెబ్బ తాపానికి తట్టుకునే శక్తి వస్తుందని, మా కార్యాలయానికి వచ్చే ప్రజలకు అందుబాటులో చల్లని నీటిని ఉంచామని తెలిపారు.

పన్నులను సకాలంలో చెల్లించండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ప్రజలందరూ కూడా మున్సిపల్ పనులను సకాలంలో చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వారు 2023-24 సంవత్సరమునకు సంబంధించిన ఇంటి పన్నులు ఏక మొత్తంగా చెల్లించిన వారికి పన్ను మొత్తంలో ఐదు శాతం మినహాయింపు ఉంటుందని తెలిపారు. ఈ మినహాయింపు పన్నును ఈనెల 30వ తేదీ లోపల చెల్లించిన వారు తెలిపారు. పన్ను చెల్లింపు దశను ఆన్లైన్ ద్వారా గాని మున్సిపల్ కార్యాలయము నందు గాని లక్ష్మి చెన్నకేశవస్వామి సచివాలయం వద్ద గాని ఏల్సీ సర్కిల్లో గల సచివాలయంలో గాని చెల్లించవచ్చునని వారు తెలిపారు. పన్నులు చెల్లించిన వెంటనే రశీదు తప్పనిసరిగా పొందాలని తెలిపారు.ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్, ఇన్చార్జి మేనేజర్ ఆనంద్ పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు ఎంతో అవసరం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: నేటి సమాజంలో కరాటే విద్య విద్యార్థులకు ఎంతో అవసరమని బుడోకాన్ కరాటే అకాడమీ కరాటే మాస్టర్ ఇనాయత్ భాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో వారు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నెలల పాటు నేర్చుకున్నటువంటి విద్యను ప్రదర్శించి, నైపుణ్యం గల 80 మంది విద్యార్థులను గుర్తించి, వారికి బెల్టు తో పాటు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగిందని వారు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్నటువంటి దాడులను ఎదుర్కోవాలంటే పిల్లలకు కరాటే నువ్వు తల్లిదండ్రులు నేర్పించితే ఎంతో ఉపయోగ ఉంటుందని వారు తెలిపారు. ఇందులో ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్లూ పర్పుల్, బ్రౌన్ బెల్ట్ సాధించిన విద్యార్థులకు సీనియర్ బ్లాక్బెల్టర్స్ జి. నవ్య శ్రీ, కె.సాయి దీప్తి, సి. హాసిని , సి.రుషికేష్, జే.నిషాన్ సాయి, పి. మహీధర్, వి.ఏసు రాజు, జి. హర్షిత్ చెన్నయ్య,ఎం. మోక్షిత్ కుమార్ కు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా జీ.ఎం. శేఖర్

విశాలాంధ్ర-గోరంట్ల: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యులు జీ.యం. శేఖర్ ని కర్ణాటక రాష్ట్రం చిక్కబళ్లపూర్ ఎన్నికల ఇంఛార్జ్ గా బీజేపీ జాతీయ పార్టీ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి చిక్కబళ్లపూర్ బీజేపీ అభ్యర్థి డాక్టర్ సుధాకర్ రెడ్డి విజయానికి శక్తి వంచన లేకుండా నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనమును అందించాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మంగళవారం పట్టణము, గ్రామీణ ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం ఎలా ఉంది? నాణ్యతగా విద్యార్థులకు అందజేస్తున్నారా? లేదా? అదేవిధంగా విద్యార్థులకు చదువును సిలబస్ ప్రకారం జరుగుతుందా? అన్న విషయాలను హెచ్.ఎం. శైలజ ద్వారా అడిగి తెలుసుకున్నారు. చేసిన వంటకాలలో భోజనాన్ని పరిశీలించి, కలెక్టర్ తో పాటు ఇంచార్జ్ డీఈవో మీనాక్షి దేవి కూడా రుచి చూసి,సంతృప్తిని వ్యక్తం చేస్తూ పలు సూచనలను తెలియజేశారు. కలెక్టర్ తో పాటు ఇంచార్జ్ డిఇఒ మీనాక్షి దేవి, తహసీల్దార్ యుగేశ్వరి దేవి, హెచ్ ఎం. శైలజ పాల్గొన్నారు. తదుపరి పట్టణములోని ఎర్రికేపురం అంగన్వాడీ కేంద్రం 1 అండ్ 2 కేంద్రాలను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన భోజనమును అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో మమత దేవి, ఎంపీడీవో చలపతి, డ్రామా ఎండి శివశంకర్, సర్పంచ్, ఏ పీ ఓ అనిల్ కుమార్ రెడ్డి, హార్టికల్చర్ సూపర్వైజర్ అరుణ, టెక్నికల్ అసిస్టెంట్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో సౌకర్యాలు

విశాలాంధ్ర-హిందూపురం టౌన్: సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విద్యార్థులకు సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం పాఠశాలలో ప్రీ ప్రైమరీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా యూకేజీ పూర్తి చేసుకుని, ప్రైమరీ విద్యకు నాంది పలుకుతున్న సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులకు పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు, అకాడమిక్ డైరెక్టర్ నందిత, పాఠశాల సెక్రెటరీ నంద కుమార్, ప్రముఖ వైద్యులు సాదిక్ రెడ్డి, చందనా దీప్తి, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, ఎఓ భాస్కర్, హెచ్ఎం గాయిత్రిల చేతుల మీదుగ మార్కుల మెమోతో పాటు ప్రతిభ కనబర్చిన మెరిట్ స్కాలర్ షిప్ ను అందించారు. ఏఓఎంఎల్ అభ్యర్థులు శశికళ, సతీష్ కుమార్, అబ్దుల్ రజాక్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలు జరగవు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలు జరగవని అగ్నిమాపక అధికారి ఉమ రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు పట్టణంలోని గాంధీ నగర్ లో ఉన్న ఐటీసీఎల్ పెట్రోల్ బంక్ అవుట్ లెట్ నందు పనిచేస్తున్న సిబ్బందికి యాజమాన్యానికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు.అగ్ని ప్రమాదాలు గుర్తించి తెలిపారు. అనంతరం వాటి నివారణ పాయం లో భాగంగా కొన్ని ప్రదర్శనలు కూడా నిర్వహించారు. అగ్ని ప్రమాదాలపై గల రకాలను గురించి తెలుపుతూ పెట్రోల్ వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, డెమో ద్వారా చూపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శకులు శివరామిరెడ్డి, ముస్తఫా, హరినాథ్ రెడ్డి, రతనోదకులు- రవీంద్ర నాయక్, కృష్ణా నాయక్, కృష్ణమూర్తి, అగ్ని బటులు- ప్రకాష్ నాయుడు, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసులు,మనోహర్, హరినాథ్ రెడ్డి, బాలకృష్ణ, వీరనారాయణ, హోంగార్డు -, సతీష్ కుమార్, లచ్చిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడికి సన్మానం

విశాలాంధ్ర - అగళి : కడప జిల్లా కేంద్రంలో నిర్వహించిన జోన్-5 సమావేశంలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చం నాయుడుని మడకశిర నియోజకవర్గ సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి ఘనంగా సన్మానించారు. మడకశిర నియోజకవర్గ బాధ్యత లు ఇచ్చిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చం నాయుడుని ఘనంగా శాలువాతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్, అగళి జడ్పీటీసీ ఉమేష్ తదితరులు సన్మానించారు. మండలం నుంచి జోనల్ -5 సమావేశానికి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. కన్వీనర్ కుమార్ స్వామి, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ , మండలప్రధాన కార్యదర్శి జయన్న తదితరులు తరలి వెళ్లిన వారిలో వున్నారు.

కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని 37వ వార్డు పరిధిలోని మారుతీ నగర్ కు చెందిన బెస్త రాము ఇటీవల అనారోగ్యంతో పప్పు కామెర్లు సోకి మృతి చెందడం జరిగింది. సమాచార అందుకున్న మాజీ వైస్ చైర్మన్ కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి మంగళవారం మృతి చెందిన కుటుంబానికి వెళ్లి, తల్లిదండ్రులను పరామర్శించి, తనవంతుగా ఆ కుటుంబానికి పదివేల రూపాయలు నగదును మృతుని భార్యకు అందజేశారు. మానవతా దృక్పథం చాటిన చందమూరి నారాయణ రెడ్డికి వార్డు ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్.. ప్రేమ్ సాగర్ రెడ్డి, ఏఎన్ఎం.. రేవతి, గృహ సారథి.. చెన్న ప్రసాద్, వాలంటీర్ నరేష్, మిద్దె మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

భారతవారసత్వ నగరంగా ప్రకటించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండను భారతవారసత్వ నగరంగా ప్రకటించాలని చరిత్రకారుడు మైనాస్వామి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని, పలువురు పుర ప్రముఖులతో కలిసి ఆయన మంగళవారం నాడు పెనుకొండ కోట మరియు చారిత్రక కట్టడాలను సందర్శించారు. ఆ తర్వాత చరిత్రకారుడు విలేఖరులతో మాట్లాడుతూ పెనుకొండను సుందర పర్యాటక నగరంగా అభివృద్ధి చేయడానికి కనీసం 300 కోట్ల రూపాయలు కేటాయించాలని మైనాస్వామి కోరారు. రెండువేల సంవత్సరాల చరిత్ర కలిగిన నగరం పర్యాటక-సాంస్కృతిక అభివృద్ధిలో వెనుకబడిపోవడం శోచనీయమని ఆయన ఆవేదనచెందారు.భారత పర్యాటక పటంలో పెనుకొండను సమున్నత స్థాయిలో నిలపాలని కేంద్ర పర్యాటక శాఖ చరిత్రకారుడు విన్నవించారు.పుర ప్రముఖులు,చరిత్రకారులు ఢిల్లీ వెళ్ళి మంత్రి కిషన్ రెడ్డిని కలిసి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించనున్నారు.విలేఖరుల సమావేశంలో అలివేలు వేదవ్యాస్,మురళి రెడ్డి, యాదికి నాగరాజు, సుధాకర్ గుప్తా, శ్రీరాములు,రామకృష్ణప్ప, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు కళ్ల అద్దాల పంపిణీ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సత్యసాయి జిల్లా శాఖ ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సంయుక్తంగా కదిరి మోటుకు పల్లి ఆర్ డి టి ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ లో మెదడు పక్షవాత చిన్నారులకు,బుద్ధిమాంద్యులకు,శారీరక వికలాంగులకు, బుదిరులకు మార్చి నెలలో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. మొత్తం 68 కి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. మంగళవారం 06 మంది పిల్లలకు కంటి అద్దాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ కోఆర్డినేటర్ ఎం డి రఫీక్ మాట్లాడుతూ కంటి అద్దాలు ఉపయోగించడం వలన దృష్టి బాగా చదవడం, రాయడం జరుగుతుందని, ఇబ్బందికర పరిస్థితి నుండి మెరుగైన పరిస్థితికి రావొచ్చని, అదేవిధంగా సూర్య కిరణాల నుండి రక్షణ పొందవచ్చు అని చికాగు నుండి దూరం కావొచ్చని, వ్యక్తి ఆత్మస్థైర్యం కి అద్దాల ప్రాముఖ్యత చాలా ఉందని, నీటి చాలా జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ బి .రమేష్, సెంటర్ ఇంచార్జి సిస్టర్ నక్షత్రమ్మ హెచ్ ఎం నాగఫణి ఆర్ డి టి సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీతోనే బడుగుల అభ్యున్నతి

విశాలాంధ్ర-బుక్కపట్నం: టిడిపి తోనే దళితులు అభివృద్ధి సాధ్యం అవుతుందని వైసిపి ప్రభుత్వ హయాంలో దళితులను పూర్తిగా విస్మరించిందని ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు మాజీ సర్పంచ్ యశోద తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ దళితుల గురించి మాట్లాడిన మాటలను వక్రీకరించి తమ సొంత పత్రికలో వక్రీకరించి రాయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత దళితులను మూడు ముక్కలు చేసి ,మూడు కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్లకు నిధులు మంజూరు చేయకుండా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిన ఘనత తమరికే దక్కిందని, దళితులకు లబ్ధి చేకూరే 27 పథకాలను రద్దుచేసి దళితులను తీవ్ర అన్యాయం చేశారని తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో దళితులకు కోసం పథకాలను రద్దు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని, గత నాలుగు సంవత్సరాల వైసిపి పాలనలో దళితులపై విపరీతంగా దాడులు పెరిగాయని, టిడిపి ప్రభుత్వ హయాంలోనే దళితులకు అన్ని విధాల లబ్ధి చేకూరుతుందని, నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ తోనే దళితుల అభివృద్ధి చెందుతారని తెలిపారు. ఇప్పటికైనా దళితులను వక్రీకరించకుండా మాట్లాడాలని ఆమె తెలిపారు.

కబాబ్ సెంటర్‌పై కేసులు నమోదు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణం లోని మార్కెట్ రోడ్డు లో ఉన్న రెండు కబాబ్ సెంటర్ లను ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ తస్లీమ్ తనిఖీ చేశారు, ప్రజల ఆరోగ్యాన్ని హాని కల్గించే విధంగా కబాబ్ విక్రయాలు జరిపితే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. శ్యాంపుల్స్ సేకరించి ల్యాబ్ కు పంపుతున్నట్లు తెలిపారు. అలాగే రెండు కబాబ్ సెంటర్లపై రెండు కేసులు నమోదయ్యాయి,ఎం ఎస్.లక్ష్మి కబాబ్ సెంటర్, మార్కెట్ రోడ్, గోరంట్ల ఫిరోజ్ కబాబ్ సెంటర్, మార్కెట్ రోడ్, గోరంట్ల చికెన్ కబాబ్ తయారీలో మళ్లీ మళ్లీ వేయించిన నూనెను ఉపయోగించడం కోసం మరియు మానవ వినియోగం కోసం విక్రయించడం కోసం, తర్వాత కిరాణా స్టోర్స్ నుంచి రెండు యాక్ట్ శాంపిల్స్ ను తీసి, స్టేట్ ఫుడ్ లేబొరేటరీ, నాచారం, హైదరాబాద్‌కు పంపామని తెలిపారు.

అన్న క్యాంటీన్లో అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న సవితమ్మ కార్యాలయం నందు 5 రూపాయలకే 58 వరోజు ఎన్టీఆర్ అన్నా క్యాంటిన్ వద్ద భోజనం ఏర్పాటుచేసిన తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, వాసుదేవ రెడ్డి, త్రివేంద్ర, శివ నాయక్, మాజీ సర్పంచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ 08, 09 వ వార్డు పరిధిలో గల ఉప్పరవాడ మరియు దర్గా పేటలో మంగళవారం శాసనసభ్యులు మాలగుండ్ల శంకర్ నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ ఇతర నాయకులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో కలిసి ప్రతి గడపగడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం ద్వారా వారి కుటుంబాలకు అందుతున్న సంక్షేమ లబ్ధి వివరాలను వివరిస్తూ ఇంకా అర్హులైన సంక్షేమ పథకాలు అందని వారికి తెలియజేయాలని, కోరుతూ సంక్షేమ సారథిని దీవించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్ లు, టౌన్ కన్వీనర్, మండల కన్వీనర్, ఎంపీడీఓ, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు , సర్పంచులు, ఇతర అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెనుకొండ: మండలం గుట్టూరు గ్రామంలో మండల జడ్పిటిసి శ్రీరాములు ఆధ్వర్యంలో మంగళవారం రోజు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని గడపగడపకు వెళ్లి నిర్వహించడం జరిగింది. సంక్షేమ స్టిక్కర్లు అంటిస్తూ మొబైల్ లో మిస్ట్ కాల్ ఇస్తూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నిర్మల నారాయణస్వామి, సచివాలయం కన్వీనర్లు బాబు, రామచంద్ర, మహేంద్ర, మైనార్టీసెల్ అధ్యక్షులు బషీర్, రైజన్ ,ఎస్టీ బాబా, పిట్ట అది, శేషు ,ఎస్సి వర్టీ వెంకటేష్, ఇమ్రాన్ బాబా ,మరియు సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెనుకొండ : మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని మంగళవారం మండల పరిధిలోని ఎర్రమంచి సచివాలయ పరిధిలో గల గ్రామాలు కురుబవాండ్లపల్లి , హరిపురం గ్రామాల యందు వైయస్ఆర్సీపీ నాయకులు మండల ఉపాధ్యక్షులు రామాంజనేయులు సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన స్టిక్కర్లు మరియు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్ అనే నినాదంతో ప్రజలతో మమేకం అవ్వడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వాలకు - జగన్ ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనించాలని ఆయన కోరారు. నవరత్నాల పథకాలు ద్వారా అర్హులైన పేదలందరికీ కూడా అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగన్ కే దక్కిందని నే అన్నారు. ప్రజలందరూ కూడా జగన్ ఆశీర్వదించాలని వారు ప్రజలను అభ్యర్థించారు. సచివాలయ కన్వీనర్ మరియు గృహ సారథులు, వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.